# అదనపు కలెక్టర్ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట జిల్లా నూతన రెవెన్యూ అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అదనపు కలెక్టర్‌కు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్‌కు జిల్లా రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది అభినందనలు తెలిపారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 09 మే , 2026 | పేజీలు : 05


# జులై 15 నాటికి తాగునీటి సమస్య రావొద్దు

## ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జులై 15 వరకు జిల్లాలో ఎలాంటి తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయాదిత్య భవన్‌లో తాగునీటి పరిస్థితిపై ఆయన సమీక్ష నిర్వహించారు. తాగునీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులంతా క్షేత్రస్థాయిలోనే ఉండాలని, ఎక్కడైనా సమస్య వస్తే తక్షణమే పరిష్కరించాలని, పరిష్కారం కాకుంటే తన దృష్టికి తేవాలని సూచించారు.తాగునీటి విషయంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులపై ఉందన్నారు. నీరు వృథా కాకుండా, పొదుపుగా వినియోగించేలా చూడాలన్నారు. బల్క్ సరఫరాలో సమస్యలు, రిపేర్లు ఉంటే వెంటనే పరిష్కరించాలని, తాగునీటిని పూర్తిగా పరీక్షించిన తర్వాతే సరఫరా చేయాలన్నారు. ప్రతి మున్సిపాలిటీకి టెస్టింగ్ కిట్లు ఇచ్చామన్నారు. మిషన్ భగీరథ ఎస్ఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ వేసవిలో సమస్య రాకుండా చూడాలని, గ్రిడ్ వాటర్ రాకుంటే అద్దె బోర్లు లేదా ఇతర మార్గాల ద్వారా నీరు అందించాలని సూచించారు.సమావేశంలో ప్రజారోగ్య ఎస్ఈ వెంకటేశ్వర్లు,మిషన్ భగీరథ ఈఈ శాంత కుమారి,డీపీఓ శంకర్ నాయక్, మిషన్ భగీరథ ఈఈలు,డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

**10లోగా ఉద్యోగులంతా స్వీయ గణన పూర్తి చేయాలి**

2027 జనగణనలో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ కింది స్థాయి ఉద్యోగులు,సిబ్బందితో ఈనెల 10లోగా స్వీయ గణన పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం నుంచి జూమ్ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలో లక్ష మందికి పైగా ఉద్యోగులు ఉన్నారని,ఇప్పటివరకు కేవలం 13 వేల మంది మాత్రమే స్వీయ గణన చేసుకున్నారని,లక్ష మందికి అవకాశం ఉందని,అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఏఈఓ కనీసం 20 మందితో, ఫర్టిలైజర్, సీడ్ డీలర్లందరితో సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేయించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీఓ శ్రీనివాస్ నాయక్, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఏఓ శ్రవణ్ కుమార్, డీఈఓ బిక్షపతి, మెప్మా పీడీ శ్రీనివాస్, డీసీఓ పత్య నాయక్, డీపీఓ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

**లింక్ డాక్యుమెంట్లు లేని ఇళ్లపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన**

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి నంబర్లు, సరైన లింక్ డాక్యుమెంట్లు లేని ఇళ్ల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.శుక్రవారం ఆయన మున్సిపల్ పరిధిలో పర్యటించారు.గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల సమీక్షలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో సుమారు 9,645 ఇళ్లకు నంబర్లు,లింక్ డాక్యుమెంట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని,సమస్య పరిష్కరించాలని కోరారు.ఈ మేరకు కలెక్టర్ రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి పానుగల్ సమీపంలోని వడ్డెర వాడ,ఐటీ టవర్ ఎదురుగా సుందరయ్య కాలనీ ప్రాంతాల్లో పర్యటించి వివరాలు సేకరించారు. కలెక్టర్ వెంట నల్లగొండ ఆర్‌డిఓ అశోక రెడ్డి ఉన్నారు.

# డిండిలో ఎఐటియుసి 141వ మేడే వేడుకలు

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల కేంద్రంలో శుక్రవారం ఏఐటీయూసీ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జెండాను ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్‌లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా చికాగో నగరంలో జరిగినటువంటి మహోత్తరమైన పోరాటంలో అనేక మంది కార్మికులు అసువులు బాసినటువంటి త్యాగ ఫలితమే ఈ మేడే అని భారత దేశంలో 1920లో ఏర్పాటైనటువంటి ఏఐటీయూసీ సంఘం ఆనాటి నుండి నేటి వరకు అనేకమైన పోరాటాలు, ఉద్యమాలు చేసి అనేక కార్మిక హక్కులను సాధించుకున్న ఘనత ఏఐటీయూసీకే దక్కిందని, నేడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం 44 కోడ్లున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి కార్మికులపై పనిభారాన్ని పెంచుతూ వారిపై సవితి తల్లి ప్రేమను చూపిస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని, పని భారాన్ని తగ్గించాలని, మల్టీపర్పస్ వ్యవస్థను రద్దు చేసి కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, కార్మికుకలు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, గుర్తింపు కార్డులను ఇవ్వాలని, కార్మికులపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల వేదింపులను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు లింగమయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, జిపి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జవహర్‌లాల్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి దేవయ్య, లాబాను, చాంప్య, వెంకటయ్య, భారతి, రాములు, లక్ష్మీ, నారయ్య తదితరులు పాల్గొన్నారు.




# కారు ఢీకొని మహిళ మృతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కారు ఢీకొన్న సంఘటనలో మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని జప్తివీరప్ప గూడెం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలప్రకారం మండలంలోని బుడ్డి తండా, రాజేంద్రనగర్‌కు చెందిన ధనావత్ వెంకటేష్ తనతో పాటు అదే గ్రామానికి చెందిన ధనావత్ లక్ష్మి (60)తో కలిసి తన ద్విచక్ర వాహనంపై వెంకటాద్రిపాలెం గ్రామ శివారుకు చేరుకోగా అదే సమయంలో స్విఫ్ట్ కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా వేగంగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వెనుక కూర్చొన్న ధనావత్ లక్ష్మి తలకు తీవ్రమైన గాయాలు కాగా వెంటనే మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మున్సిపాలిటీ రికార్డులు అస్తవ్యస్తం

ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం

పన్నుల వసూళ్లలో అధికారుల నిర్లక్ష్యం

ఎసిబి తనిఖీల్లో వెలుగుచూసిన మిర్యాలగూడ మున్సిపాలిటీ అవినీతి




వివరాలు మెయిన్‌లో

# టెండర్లు నిర్వహించకుంటే 'సుప్రీం'కు వెళ్తా!

**వ్యాపారుల ఇష్టారాజ్యం.. దేవాదాయ శాఖ వత్తాసు: భక్తుడు అన్నల్దాస్ వెంకటేష్ ధ్వజం**



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట లక్ష్మీన రసింహస్వామి దేవస్థానంలో వర్తకుల ఇష్టారాజ్యం నడుస్తోందని, దీనికి దేవాదాయ శాఖ అధికారులు పూర్తిగా సహకరిస్తున్నారని స్థానిక భక్తుడు అన్నల్దాస్ వెంకటేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆలయ ఆదాయానికి గండికొడుతున్న వర్తకుల తీరుపై మండిపడ్డారు. ఆక్రమణలు.. అక్రమాలు ఇవే! గతంలో ఒక్కో దుకాణానికి 8/10 ఫీట్ల విస్తీర్ణం కేటాయిస్తే, ప్రస్తుతం వర్తకులు అదనపు స్థలాన్ని ఆక్రమించి దేవస్థానానికి స్థలాభావం ఏర్పడేలా చేశారు. గతంలో కొండపై 20 దుకాణాలు ఉండగా, ప్రస్తుతం సుమారు 112 మంది వర్తకులు వ్యాపారం చేస్తున్నారు. కేవలం 10 దుకాణాలకే అద్దె చెల్లిస్తూ సుమారు 30 దుకాణాలను కొనసాగించడం విడ్డూరమన్నారు. వర్తక సంఘం ఆధీనంలో ఉన్న దుకాణాలకు బహిరంగ టెండర్లు నిర్వహిస్తే ఏటా దేవస్థానానికి రూ. 30 కోట్ల ఆదాయం వస్తుందని ఆయన పేర్కొన్నారు.

భూములిచ్చిన రైతులకు మొండిచెయ్యి.. ఏమీ కోల్పోని వర్తకులకు కోట్లు కురిపిస్తారా?'

రైతులకు తీరని అన్యాయం దేవస్థాన అభివృద్ధి కోసం భూములిచ్చిన నిరక్షరాసులైన రైతుల పరిస్థితి దారుణంగా ఉందని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. 'రైతుల నుండి సేకరించిన భూముల్లోనే దుకాణ సముదాయాలు నిర్మించారు. కానీ ఆ భూములు కోల్పోయిన రైతులకు కనీస ఉపాధి చూపడం లేదు. ఏ ఆస్తులు కోల్పోని వర్తకులకు మాత్రం దేవాదాయ శాఖ అన్ని సదుపాయాలు కల్పిస్తోంది' అని ఆయన ప్రశ్నించారు.

రాజకీయ పైరవీలే కారణం?

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొండపై దుకాణాల నిర్వహణను నిషేధించినప్పటికీ, కొంతమంది వర్తక సంఘం పేరుతో రాజకీయ పైరవీలు చేస్తూ కొండపైనే తిష్ట వేశారని ఆయన విమర్శించారు. ఏటా రెన్యువల్ పేరుతో టెండర్లు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.దేవస్థాన ఆదాయాన్ని కాపాడేందుకు వెంటనే దుకాణాలకు బహిరంగ టెండర్లు నిర్వహించాలని, లేనిపక్షంలో స్థానిక భక్తుడిగా ఈ అక్రమాలపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని వెంకటేష్ హెచ్చరించారు.



## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్కారం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు మోదాల లావణ్య మహేష్ యాదవ్ గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేండ్లు ఊరించి ఒక్క పక్కా ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటిగొర్ల శ్రీను, ఉపసర్పంచ్ నాగిరెడ్డి, నాయకులు కట్టబోయిన మల్లయ్య యాదవ్, మరేపల్లి సతీష్, మిద్దె రమేష్, ఆవుదొడ్డి నగేష్ పాల్గొన్నారు.



## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** కురుమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కురుమలను గుర్తించి కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కురుమ సంఘం కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన కురుమలకు కార్పొరేషన్‌లో అధిక నిధులు కేటాయించి కురుమలను అన్ని రంగాలలో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు కోరే లక్ష్మ ణ్ కురుమ, ప్రధాన కార్యదర్శి మజ్జిగ అశోక్, ఉపాధ్యక్షుడు కోరే బీరప్ప, మాజీ అధ్యక్షులు కోరే బీరయ్య, కోరే కనకయ్య మాజీ ఉపాధ్యక్షులు మజ్జిగ నర్సయ్య పాల్గొన్నారు.

## 157 మందికి ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** గ్రామస్తుల, ముఖ్యంగా చేనేత కార్మికుల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా గౌరాయిపల్లి గ్రామంలో శుక్రవారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 'టీబీ ముక్త భారత్ అభియాన్ ఫేస్ 2.0' కింద ఈ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కేషిరెడ్డి శోభారాణి, ఉప సర్పంచ్ బింగి లక్ష్మిపతిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 157 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కేవలం సాధారణ తనిఖీలే కాకుండా, అత్యాధునిక పరీక్షలు కూడా అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో టీబీ టీమ్ సభ్యులు నటేష్, మానస, జ్యోతితో పాటు



సూపర్వైజర్ కె.హేమలత, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ రెడ్డి, ఇతర వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారు. గ్రామస్తుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు సర్పంచ్ మరియు వైద్య బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పిఏసిఎస్ అధ్యక్షుడిగా సీతారాంరెడ్డి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల కేంద్రంలోని చీదెళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా వెన్న సీతారాం రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుడిపూడి శోభన్‌బాబు గౌడ్, ఆర్‌విఎస్‌పిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి శోభన్ బాబు గౌడ్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి, పూలమాలలతో సన్మానించారు. అనంతరం గుడిపూడి శోభన్ బాబు మాట్లాడుతూ సీతారాంరెడ్డి లాంటి నిబద్ధత కలిగిన వ్యక్తికి బాధ్యతలు దక్కడం హర్షనీయమన్నారు. ఆయన నాయకత్వంలో చీదెళ్ళ జిల్లాలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల లక్ష్మ ణ్ గౌడ్, జానకిరాములు, అనిల్, సందీప్, అఖిల్, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాలు పేరుతో రైతులను దోచుకోవడం ఆపాలి



**ప్రజాపక్షం/తిప్పర్తి:** తాలు పేరుతో రైతులను దోచుకోవడం ఆపాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సకాలంలో లారీలు పంపాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం తిప్పర్తిలోని నర్రా రాఘవరెడ్డి భవన్‌లో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.తాలు పేరుతో బస్తాకు కిలో అదనంగా కాంటా వేసిన తర్వాత మిల్లుల వద్ద మళ్లీ మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని, ఈ దోపిడీని అరికట్టాలన్నారు.కొంతమంది రాజకీయ నాయకులు సీరియల్ పాటించకుండా ఇష్టానుసారం కాంటాలు వేసి పంపుతున్నారని ఆరోపించారు.సెంటర్ ప్రారంభించి 40 రోజులైనా 50 శాతం ధాన్యం కూడా ఎగుమతి కాలేదని,వరుస క్రమంలో సీరియల్ పాటిస్తూ కాంటాలు వేయాలని డిమాండ్ చేశారు.లారీలు సకాలంలో రాకపోవడంతో కాంటా వేసిన ధాన్యం తరుగు వల్ల రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు సమస్యలు పరిష్కరించాలని ఈనెల 11న జిల్లా కలెక్టరేట్ ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని, రైతులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి,మండల కార్యదర్శి మన్నెం భిక్షం పాల్గొన్నారు.

## ముగింపు సభను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఈనెల 12న వరంగల్ జిల్లా నర్సంపేటలో జరుగుతున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు, ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని భీమిరెడ్డి నర్సింహారెడ్డి విగ్రహం వద్ద వార్షికోత్సవ ముగింపు సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. 2025 మే 12 నుండి 2026 మే 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా కామ్రేడ్ ఓంకార్ అనుసరించి పోరాడిన అనేక అంశాలలో నెలకు ఒక అంశాన్ని ప్రజల ముందు ఉంచుతూ సంవత్సర కాలం పాటు ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శబరి, వివేక్, వెంకటేశ్వర్లు, వెంకన్న, నర్సయ్య, పద్మ, విమల, జ్యోతి పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మునింకానిగూడెం మాజీ సర్పంచ్ దుండిగళ్ళ పద్మ వెంకటేశ్వర్ల కుమార్తె ప్రవళిక గ్రీష్మన్‌ల వివాహం శుక్రవారం మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ పరిధిలోని ధన్వి కన్వెన్షన్ హాల్‌లో అంగరంగవైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్, బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్, బిల్యానాయక్, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, రైస్ మిల్లర్ల అధ్యక్షులు పాల్వాయి వెంకన్న పాల్గొన్నారు.



## ఉచిత పశువైద్యశిబిరాలను సద్వినియోగం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** పాడిరైతులు ఉచిత పశు వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో రైతు వారోత్సవం సందర్భంగా మండలంలోని లింగాల గ్రామంలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిభిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. శిభిరంలో 35 కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన, 25 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు అందినట్లు తెలిపారు. 30 గేదలకు సాధారణ చికిత్స, 35 దూడలకు నట్టల నివారణ మందులు వేసినట్లు వివరించారు. 15 మంది రైతులకు ఉచితంగా ఖనిజ లవణ మిశ్రమం, 75శాతం సబ్సిడీపై 50 కేజీల గడ్డి విత్తనాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పశు



వైద్యాధికారి డాక్టర్ ఏ. వెంకన్న, అనంతారం పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి బి. అనిల్ కుమార్, సిబ్బంది, గోపాల మిత్రలు మహబూబ్‌అలీ, నగేష్, సైదులు, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక

**ప్రజాపక్షం/రామన్నపేట :** 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం ప్రాథమిక పశువైద్యశాల వద్ద నిర్వహించిన సమగ్రపశుసంవర్ధక చికిత్స మరియు అవగాహనా శిబిర కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, మందడి విధ్యాసాగర్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్, జిట్టబోయిన వెంకటేష్, నగేష్, కంబాలపల్లి స్వామి, వైద్య సిబ్బం ఏడి డాక్టర్ ఇందు, డాక్టర్ జోత్స్న, డాక్టర్ అన్వర్ అలీ, డాక్టర్ రామాంజనేయులు పాల్గొన్నారు.





## వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/చండూరుః** నల్లగొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ బోయపల్లి సునీతశ్రీనివాసులు ఉప సర్పంచ్ మహ్మద్ మహబూబ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయపల్లి సునీతశ్రీనివాసులు , ఉప సర్పంచ్ మహ్మద్ మహబూబ్ , పంచాయితీ కార్యదర్శి ఏరుకొండ కోటి, చండూరు ఏఎంసి డైరెక్టర్ తలారి నర్సింహ్మా, తుమ్మలపల్లి దేవస్థానం దర్మకర్త బోయపల్లి రాములు గౌడ్ పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఈనెల 11 నుంచి 25వరకు వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.విజయకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు క్రీడలు, సంగీతం, చిత్రలేఖనం, నృత్యాలు, ఆరోగ్య రక్షణ పెంపొందించే కళలపై ప్రత్యేక శిక్షణతోపాటు అల్పాహారం ఇవ్వనున్నట్లు వివరించారు. ఇతర పాఠశాలల విద్యార్థులు కూడా ఈ శిబిరంలో చేరవచ్చని అన్నారు. ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి మద్యాహ్నం 12గంటల వరకు తరగతులు నిర్వహించబడ్తాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హనుమంతరావు దీక్షకు సంపూర్ణ మద్దతు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశ వ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో బీసీలను కూడా లెక్కించాని కోరుతూ ఈనెల 9న ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్న ప్రభుత్వ సలహాదారు, మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతరావుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జరిగే జనగణనలో సమగ్ర కులగణన చేపడ్తామని నిర్ణయించింది కాని ఓబీసీ కుటుంబాలను ఎందుకు లెక్కించడం లేదన్నారు. ఎవరి జనాభా ఎంతో లెక్క తేలితేనే వారికంత వాటా దక్కుతుందని అందుకే ఓబీసీ లెక్క ఉండాల్సిందేనన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, యర్రబెల్లి దుర్గయ్య, ఉరిబండి శ్రీనివాస్‌యాదవ్, దొనేటి శేఖర్, బంటు సైదులు, రాంబాబుయాదవ్, అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని ఆలగడప గ్రామంలో శుక్రవారం గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యాధికారిని నాయిని దుర్గారమాదేవి వైద్య శిబిరంలో 34 గేదెలకు పలు రకాల వ్యాదులను గుర్తించి వాటికి చికిత్స అందించగా 46 దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇంద్రపల్లి కుమారి, వార్డు మెంబర్లు నందిపాటి చైతన్య, బుడిగబోయిన సతీష్, చతర్ల శ్రీనివాస్, ఎల్ఎఎస్ నాగరాజు పాల్గొన్నారు.



# రైతులు ప్రతి నీటి బొట్టును సద్వినియోగం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులు నీటి వృధాను అరికట్టి ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎన్ఎస్పీ డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.గోపినాథ్ కోరారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని రైతువేదికలో రైతులకు అవగాహన కల్పించారు. సాగర్ ఎడమకాల్వ, మూసీ నది వృధా నీటిని మళ్లించే కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సహకారంతో ప్రభుత్వం ఆమోదం పొందాలని కోరారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో నాగార్జునసాగర్ జలాశయం సంతృప్తికర నీటి మట్టం రాగానే ఎడమకాల్వకు నీటి విడుదల సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, తక్కెళ్లపాడు మాజీ సర్పంచ్ గుండు నరేందర్‌గౌడ్ సూచించిన మూసి కాల్వ మరమ్మతులు, పూడిక తొలగించే పనులకు అంచనాలు సిద్ధం చేస్తామని రూ.70లక్షల వరకు ఖర్చు అయ్యే అవకాశాలు ఉంటాయని, అంచనాలు సిద్ధం చేస్తామని ప్రభుత్వం ఆమోదం తీసుకొస్తే పనులు పూర్తి చేస్తామని డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జనార్ధన్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయఖ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఏవో మేకల రుషేంద్రమణి, డీఈఈ శివ, ఏఈ భిక్ష తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం-మేలుజాతి దూడల ప్రదర్శన



**ప్రజాపక్షం/ తిప్పర్తి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా తిప్పర్తి మండల పశువైద్య శాఖ జొన్నగడ్డల గూడెం గ్రామంలో శిబిరం నిర్వహించింది.ఇందులో భాగంగా మేలు జాతి దూడల ర్యాలీ,వాటికి నట్టల నివారణ మందు అందజేత తదనంతరం గర్భకోశ వ్యాధినబడ్డ పాడి పశువులకు చికిత్స నిర్వహించింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్లగొండ జిల్లా పశువైద్య మరియు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి రమేష్ మాట్లాడుతూ పాడి రైతుల కొరకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి నామిరెడ్డి అనురాధా వెంకట్రాం రెడ్డి,ఉప సర్పంచ్ శ్రీ డేవిడ్ రాజు,గ్రామ పెద్దలు మండల డిసిసిబి మాజీ ఛైర్మన్ శ్రీ చలమల మధుసూధన్ రెడ్డి,మండల పశువైద్యాధికారి డాక్టర్ యశ్వంత్, మండల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/చివ్వెంల :** ఉచిత పశువైద్య శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ కె. శైలజ తెలిపారు. శుక్రవారం మండలంలోని వల్లభాపురం గ్రామంలో ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన సమగ్ర పశుసంవర్ధక సేవా శిభిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిభిరంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నివారణ టీకాలు, పోషకాహారం, మేత జాతి దూడల ప్రదర్శన, పశుగ్రాస విత్తనాల పంపిణీ, ఆధునిక పశుపోషణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. పశువుల ఆరోగ్యం, రైతు అభ్యున్నతి అనే లక్ష్యంతో రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పశుసంవర్ధక శాఖ సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ డి వెంకటేశ్వర్లు, ఏఇఓ మానస, పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** హైకోర్టు తీర్పుతో తిరిగి పిఎసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సింగిరెడ్డి నరసింహ రెడ్డికి సన్మానం నిర్వహించారు. బిఆరెస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్ర రెడ్డి తుర్కపల్లి మండల్ కేంద్రంలో పిఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహా రెడ్డి తిరిగి చైర్మన్ పదివి చెప్పటిన సందర్భంగా చైర్మన్‌ను, వైస్ చైర్మన్ ముత్యాలును, డైరెక్టర్ నర్సింహా, దుబ్బలా రాంచంద్రం, మల్లేష్‌లతో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన అనైతిక నిర్ణయాలతో హైకోర్టులో మొట్టికాయలు వేసి తిరిగి గతం లో ఎన్నికల ద్వారా నియమకం అయినా వారినే కొనసా గించాలని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు రాజేష్ నాయక్, మాజీ సర్పంచ్ బానోత్ బిచ్చు నాయక్, నాయకులు నున వత్ భాస్కర్ నాయక్, భద్రు నాయక్, బానోత్ మోహన్ నాయక్, బానోత్ శ్రీను నాయక్, నునవత్ నవీన్ నాయక్, నునవత్ వీరు నాయక్ పాల్గొన్నారు.



## నట్టల నివారణ మందుల పంపిణీ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దంతూరు గ్రామంలో టిఎస్ఎల్ డిసి ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స మందులు మేలు జాతి దూడల ప్రదర్శన దూడలకు నట్టల నివారణ మందులు, గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్, ఉప సర్పంచ్ బింగి పూజ శివప్రసాద్, వార్డు సభ్యులు పల్లెర్ల రమేష్, కంబాలపల్లి సత్తయ్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాకులు డాక్టర్ శ్రీనివాస్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శైలజ, డాక్టర్ అశోక్ బాబు, రఘు పాల్గొన్నారు.





## అర్హతను బట్టి లోన్లు మంజూరు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా అప్లయ్ చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు బ్యాంకర్లు అర్హత, అనుభవాన్ని బట్టి లోన్లు మంజూరు చేస్తారని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 2025/26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ ద్వారా అప్లయ్ చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకుల్లో అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని జ్యోతిరావుపూలే భవనం బిసి భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో 157 మంది లబ్దిదారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అవుత శ్రీను, మర్రి అంజిబాబు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వడ్డేపల్లి శ్రీనివాస్, పుట్టపాక శ్రీనివాస్, సునీత, కిరణ్‌కుమార్, బక్కయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీష్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీమల్లికార్జున స్వామి దేవాలయ ఛైర్మన్‌గా పగిళ్ల సుధాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/భూదాన్ పోచపల్లి :** పోచంపల్లి మండలం ధోతి గూడెం గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నూతన కమిటీలో చైర్మన్ గా పగిళ్ల సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బాలం మల్లయ్య, కార్యదర్శిగా ప్రసాదం విష్ణు, సహయ కారదర్శిగా ముద్దం సత్తయ్య, కోశాధికారిగా ముద్దం సత్యం మరియు కమిటీ డైరెక్టర్లను, ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నిక కార్యక్రమంలో దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం యాదిరెడ్డి, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్ పగిళ్ల రామ్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు రావుల శేఖర్ రెడ్డి, బాలం మల్లేశం, లింగారెడ్డి మల్లారెడ్డి, కృష్ణ, శేఖర్, జంగారెడ్డి మహేందర్ రెడ్డి, శ్రీశైలం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నూతన చైర్మన్ మాట్లాడుతూ గ్రామ దేవాలయానికి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని అన్నారు.

## బాధ్యతగా పనిచేయండి



**ప్రజాపక్షం/భూదాన్ పోచపల్లి :** ఐకెపి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది సమన్వయంతో ధాన్యం సేకరణ పూర్తయ్యేలా బాధ్యతగా పనిచేయాలని సివిల్ సప్లై రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కుమార్ కోరారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న స్థితిగతులను పరిశీలించడానికి మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలో మోడల్ ఐకెపి సెంటర్‌ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఐకెపి నిర్వహణ దాన్యం కొనుగోలు తీరు మార్కెట్లో రైతులకు అందిస్తున్న సౌకర్యాలు ధాన్యం శుద్ధి తో పాటు నిర్వహణ తూకం కొనుగోళ్ల తీరును అధికారులతో అటు రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలుల నిర్వహణ ఎలా జరుగుతుందో క్షేత్ర పరిశీలనకు వచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రమణి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, ఏపిఎం తవార్య నాయక్ ఉన్నారు.

## యూరియాను మోతాదు మీంచి వాడకూడదు

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** యూరియాను మోతాదుకు మించి పంట పొలాల్లో వాడకూడదని రాజేంద్రనగర్ పీజేటియు శాస్త్రవేత్తలు శ్రీధర్, శ్రీదేవి రైతులకు సూచించారు. మండల కేంద్రంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే వానకాలం సీజన్లో వేసే విత్తనాలు, పంటలపై, ఎరువులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సీమ మౌనిక వరలక్ష్మి రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు



## బీరప్ప దేవాలయంలో యెల్లంల పూజలు

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో ఇటీవల జరిగిన గొల్ల కురుమల కులదైవం బీరప్ప, గంగాదేవి పండుగలో బీరప్ప గంగాదేవి దేవతలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండిగే బాల రాజు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, నాయకులు చాడ శశిధర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నునే ముంతల సంతోష్ పాల్గొన్నారు.

## కక్కిరేణికి సన్మానం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారిగా ఎన్నికైన సూర్యాపేట మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్‌ను పబ్లిక్ క్లబ్ సహాయ కార్యదర్శి బొల్లెద్దు దశరథ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీనివాస్ నిబద్ధత గల వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన అధిష్టానం జిల్లా కోశాధికారిగా నియమించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గవ్వ కృష్ణారెడ్డి, ఎల్గూరి చంటిబాబు, కుందమళ్ళ శేఖర్, సాజిద్‌బాయ్, గోలి రాంరెడ్డి, చారగుండ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## నివాళులు

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్బంగా వెల్లంకి గ్రామంలో వారి నివాసానికి వెళ్లి, చిత్ర పటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

## ఉపాధి పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** :మండలంలోని దయ్యం బండతండా గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించడం జరిగిందని, ఇట్టి ఉపధిహామి పనులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సుధాకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ నాయక్, వార్డు సభ్యులు మీరా మోహన్, రాము నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ జయలక్ష్మి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## టిజెఎస్ నాల్గవ ప్లీనరీని విజయవంతం చేయాలి

**ఉద్యమకారులు, కార్యకర్తలకు పన్నాల పిలుపు**



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మే 12న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో నిర్వహించనున్న తెలంగాణ జన సమితి (టీజేఎస్) నాల్గవ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని టీజేఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్ రెడ్డి ఉద్యమకారులు,పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్లీనరీకి సంబంధించిన ప్రచార కరపత్రాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్లీనరీలో బీసీ రిజర్వేషన్లు,నిరుద్యోగ సమస్య, కార్మికులు,రైతులు,ఉద్యోగులు,పెన్షనర్లు,ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన,ఆర్థిరాజకీసామాజిక సమానత్వం,ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యాలతో తెలంగాణ జాతిపిత ప్రొఫసర్ జయశంకర్ సార్ స్ఫూర్తితో టీజేఎస్ ప్రజలను సంఘటితం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు.గత అనుభవాలను సమీక్షించుకొని భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించుకుని ప్రొఫసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు,ఉపాధ్యక్షుడు పులి పాపయ్య,జిల్లా కార్యదర్శులు ఎల్.క్రాంతికుమార్,వై.పాపిరెడ్డి,కే.కిరణ్, జేఏసీ నాయకులు తోట నరసింహాచారి,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు సెన్సెస్ కిట్ల పంపిణీ



ప్రజాపక్షం/నందికొండ: 2027 జనాభాఇండ్ల గణన కార్యక్రమానికి నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాట్లు వేగవంతమయ్యాయి.హౌసింగ్ సెన్సెస్ నిర్వహణకు అవసరమైన సెన్సెస్ కిట్లను మున్సిపల్ ఛార్జ్ ఆఫీసర్ అశోక్ రెడ్డి చేతుల మీదుగా సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు పంపిణీ చేశారు.సీనియర్ అసిస్టెంట్ సాయి భరద్వాజ్, ఫీల్డ్ ట్రైనర్ పాపిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ప్రతి గృహాన్ని గుర్తించి క్రమబద్ధంగా గణన ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. మున్సిపాలిటీని 31 బ్లాక్‌లుగా విభజించి 24 మంది ఎన్యుమరేటర్లు, నలుగురు సూపర్‌వైజర్లను నియమించామని తెలిపారు. మే 11 నుంచి హౌసింగ్ సెన్సెస్ ప్రారంభమవుతుందన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ గృహాల సెల్ఫ్ ఎన్యుమరేషన్ తప్పనిసరిగా పూర్తి చేయాలని,విద్యావంతులంతా స్వచ్ఛందంగా ఈప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకట్ రమణ,శ్రీనివాస్ రెడ్డి,అంజయ్య,పాపిరెడ్డి తదితర ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్,బిజెపి విడదీయరాని బంధం

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపణలు**



**ప్రజాపక్షం/నకిరేకల్** : కాంగ్రెస్, బి టీం బిజెపి,బిజెపి బీ టీం కాంగ్రెస్ అని వాళ్ల బంధం విడదీయరానీదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. శుక్రవారం స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆయన విలేకరులతో మాట్లాడారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని బిజెపి పార్టీ విమర్శించకుండా ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీపై ఎదురుదాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కాంగ్రెస్,బిజెపి పార్టీలు బిఆర్ఎస్ పార్టీని టార్గెట్ గా చేసుకొని విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుండి ఇచ్చిన హామీలను విస్మరించాడని, రైతు బంధు, రైతు భరోసా పథకాలను పట్టించుకోవడం లేదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలన సాగిస్తుంటే బిజెపి పార్టీ బీఆర్ఎస్ ను విమర్శిస్తుందని పేర్కొన్నారు.ఆంధ్రాలో చంద్రబాబు తరహాలో తెలంగాణలో రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులపై భౌతికంగా దాడులు, క్యాంపు కార్యాలయాలపై దాడులు చేయిస్తున్నాడన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు,సర్పంచులు గొర్ల వీరయ్య,బంటు రవి,నాయకులు సామ శ్రీనివాసరెడ్డి దైద పరమేశం,పేర్ల కృష్ణకాంత్,నోముల కేశవరాజ్, గుండగొని జంగయ్య గౌడ్,పల్లె విజయ్, ఎస్.కె అమీర్ పాషా,యానాల లింగారెడ్డి, గుర్రం గణేష్ పాల్గొన్నారు.

## సాగర్ ప్రాజెక్ట్ భద్రతకు కొత్త నాయకత్వం అసిస్టెంట్ కమాండెంట్‌గా బి.రాజు




**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం (ఎస్‌పీఎఫ్) నాగార్జునసాగర్ యూనిట్‌కు అసిస్టెంట్ కమాండెంట్‌గా బి.రాజు నూతన పదవి బాధ్యతలను స్వీకరించారు.ఇప్పటివరకు సాగర్ డ్యాం ఎస్‌పీఎఫ్ యూనిట్‌లో అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ భాస్కర్ రావు బదిలీపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లారు.ఇదిలా ఉండగా, తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న బి.రాజు పదోన్నతిపై నాగార్జునసాగర్ ఎస్‌పీఎఫ్ విభాగానికి అసిస్టెంట్ కమాండెంట్‌గా నియమితులయ్యారు.ఈసందర్భంగా నాగార్జునసాగర్ జెన్ కో సాగర్ డ్యాం ఎస్‌పీఎఫ్ ఆర్ఐలు ప్రతాప్ నాయుడు, శ్రీనివాస్ రావు తదితర సిబ్బంది బి.రాజును ఘనంగా స్వాగతించి అభినందనలు తెలిపారు.



## పంట మార్పిడితోనే అధిక దిగుబడులు

**ప్రజాపక్షం/హాలియా:** వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం చేపట్టడం వల్ల అధిక దిగుబడులు సాధ్యమవుతుందని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నళిని అన్నారు.రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులు పంట మార్పిడి విధానానికి అలవాటు పడాలని చెప్పారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. భూసారని పెంచుకునేందుకు పచ్చ రొట్టె విధానాన్ని అవలంబించాలని దీనిలో భాగంగా జీలుగు, పెసర, తదితర పంటలను భూసారాన్ని పెంచుకునేందుకు అణువుగా సాగు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త స్వాతి,ఏడిఏ సరిత,ఏవో వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాము చౌహాన్ కృషి అభినందనీయం



**ప్రజాపక్షం/దేవరకొండ;** అపురూప సేవలను అందిస్తున్న ఎల్ఐసి కీర్తి ప్రతిష్టలను పెంపొందించడంతో పాటు ఎల్ఐసి ఏజెంట్ల కార్యాలయ సిబ్బంది పట్ల అతను చూపించిన మంచితనం 10 కాలాల పాటు గుర్తుంటుందని దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ ఎల్ఐసి లో సినియర్ బ్రాంచ్ మేనేజర్‌గా గత రెండు సంవత్సరాలుగా పనిచేసి బదిలిపై వెలుతున్న బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాముచౌహాన్ అభినందన సభ శుక్రవారం ఎల్ఐసి కార్యాలయంలో జరిగింది. అనంతరం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, టివిఎన్‌రెడ్డి, కౌన్సిలర్ రుప్లానాయక్, రాజేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరం

**మే 11 నుంచి 25 వరకు నిర్వహణ**

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** వేసవిలో విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు, క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసంపై ఆసక్తి పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తోందని మండల విద్యాధికారి కే. శ్రీనివాస్ తెలిపారు.తిరుమలగిరి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మే 11 నుంచి 25 వరకు 15 రోజుల పాటు ఈ శిబిరం జరుగుతుందన్నారు. మండలంలోని 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిబిరంలో క్రీడలు,చిత్రలేఖనం, సంగీతం,నృత్యం,యోగా, ఆరోగ్య రక్షణ,వ్యక్తిత్వ వికాసం,సృజనాత్మకత పెంపొందించే కళలపై శిక్షకులతో శిక్షణ ఇస్తారు. ప్రతిరోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఉంటుంది. హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందజేస్తారు.ఆసక్తి గల విద్యార్థులు మే 9లోపు తిరుమలగిరి హైస్కూల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఎంఈఓ సూచించారు.

## మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/గుండాల;** తరుగు, తాలు పేరుతో రైతులను నిండా ముంచుతున్న రైస్ మిల్లర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లుల యజమానులు, ప్రభుత్వ అధికారులతో కుమ్మకై రైతులను నిండా ముంచుతున్నారని ఆరోపించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకుందామని కొనుగోలు కేంద్రాల వద్దకు వస్తే ధాన్యాన్ని తరుగు, తాలు, తేమ శాతం పేరుతో కిలోల కొద్ది తరుగు తీస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైస్ మిల్లులను తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆయన సూచించారు.

# మంగళపల్లిలో పశువైద్య శిబిరం





**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని మంగళపల్లి గ్రామంలో ప్రజాపాలప్రగతి ప్రజాళిక కార్యక్రమంలో భాగంగా పశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం శుక్రవారం నిర్వహించారు.శిబిరంలో 24 పశువులకు చికిత్స చేయగా, 48 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.రైతులకు వేసవిలో పశువుల సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్‌జి.వి.రమేష్,సర్పంచ్ గాదరి జయమ్మ,ఉపసర్పంచ్ బచ్చుపల్లి రామలింగం,డాక్టర్ బి. రవికుమార్, డాక్టర్ జి. రాంరెడ్డి, ఎల్‌ఎస్‌ఏలు శ్రీశైలం, భానుచందర్,షకీల్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మూగజీవాలకు నట్టల నివారణ కార్యక్రమం**

**ప్రజాపక్షం/డిండి;** శుక్రవారం మండలంలోని కందుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు, గేదేలకు గర్భకోశ వ్యాధుల చికిత్స, చూడి పరీక్షలు, మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ బరపటి కొండల్ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు మూగజీవాలకు సంబంధించిన వ్యాధుల పట్ల ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిభిరంలో 35 గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్స, చూడి పరీక్షలు, 30 మేలు జాతి దూడలకు గర్భకోశ



వ్యాధుల చికిత్స నిర్వహించడం జరిగిందని మండల పశువైద్యాధికారి డా. రవి, పశువైద్య సిబ్బంది, గోపాల మిత్రలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**అంబటివానిగూడెంలో పశువైద్య శిభిరం...**

**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవరకొండ మండలం అంబటివానిగూడెం గ్రామంలో పశువైద్య , పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల ప్రదర్శన, పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స నిర్వహించడం జరిగింది. సర్పంచ్ హరికృష్ణ, వార్డు సభ్యులు వెంకటయ్య, సైదులు, పశువైద్యాధికారి డా. నాగయ్య,సిబ్బంది జేవివో శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం**

**ప్రజాపక్షం/నాంపల్లి:** తెలంగాణ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని పెద్దాపురం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స, చూడి పరీక్షలు, దూడలకు నట్టల నివారణ మందులు,జనరల్ హెల్త్ చెకప్ ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ రాంబాబు,రైతులు,పశుసంవర్ధక శాఖ సిబ్బంది వెంకన్న,గోపాలమిత్ర నర్సింహా,సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.





## స్రవంతికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజాపాలప్రగతి ప్రణాళిక రైతువారంలో భాగంగా నల్లగొండ టిఎన్‌జిఓ భవన్‌లో శుక్రవారం మత్స్యశాఖ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి హైదరాబాద్ ఫిషరీస్ డీడీ కమిషనర్ కార్యాలయం నుంచి సుజాత,జిల్లా ఫిషరీస్ ఏడీ రాజారాం,సైంటిస్ట్ నాగరాజు,ఎఫ్‌డీఓఈ మారయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాస్ హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన నకిరేకల్ మహిళా అధ్యక్షురాలు తవిడబోయిన స్రవంతి,కార్యదర్శి,డైరెక్టర్లను సన్మానించారు.

## మోదీ సభ విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఈనెల 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు గోలి ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో బిజెపి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు అధిక సంఖ్యలో కార్యకర్తలు సభకు హాజరుకావాలని కోరారు.ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,చినేని జాని, నడికుడి నవీన్,పందాల సైదులు,బోనగిరి వెంకటేశ్వర్లు,నడికుడి సైదులు,కారింగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 1104 యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు




**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వారోత్సవాలు భాగంగా విద్యుత్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో నకిరేకల్,కట్టంగూర్,కేతపల్లి సెక్షన్ కార్యాలయాలు కలిపి శుక్రవారం నకిరేకల్ సెంటర్‌లో అరుణ పతాకాన్ని జిల్లా కార్యదర్శి, ఎన్.వెంకటయ్య ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆసంఘం జిల్లా కార్యనిర్వక అధ్యక్షులు టి.శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షుడు పురం రాంబాబు,డివిజన్ కార్యనిర్వాక అధ్యక్షులు డి.సత్యనారాయణ, డివిజన్ కార్యదర్శి ఆర్.బాలు,కంపెనీ నాయకులు బి.ముత్తయ్య, కె.జగదీష్, సబ్ డివిజన్ లీడర్ కె.వెంకటయ్య, నాయకులు ఎం. తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి రాములు వివాహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి ఆడపడుచు కానుక కింద నాగినేనిపల్లి సర్పంచ్ బట్కిర్ జ్యోతిబీరప్ప, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మినిస్టర్ క్వార్టర్స్‌లో వారిని టిపిసిసి మాజీ కార్యదర్శి గోదాస్ పృథ్వీరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండల పార్టీ కార్యాలయంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి రైతు విభాగం ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్&టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, రాఘవపురం సర్పంచ్ ఎరుకల యశ్వంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, ఆత్మకూర్(యం) పట్టణ వార్డు సభ్యులు గడ్డం సతీష్, గట్టు విశాల్,మండల నాయకులు నాతి రాజు గౌడ్, గట్టు శంకర్, రంగ సత్యనారాయణ, కొండపల్లి అబ్బసాయిలు, కూరెళ్ల వినయ్, బోడిగే వెంకటయ్య, బొక్క వెంకట్ రెడ్డి, గార్ధసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులు



**ప్రజాపక్షం/రామన్నపేట :** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి తిమ్మాపురం మహేందర్ రెడ్డి తండ్రి తిమ్మాపురం నారాయణరెడ్డి చిత్రపటానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం , ఆయన సతీమణి వేముల పుష్ప పూల మాలవేసి నివాళులర్పించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, నంద్యాల బిక్షంరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, గంజి భాస్కర్, ఐటిపాముల పెద్దులు, ఎడ్ల సురేందర్ రెడ్డి, కర్రె రమేష్ పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన రైతు బద్దుల నర్సయ్యకు చెందిన ఎద్దు శుక్రవారం విద్యుత్ ఘాతానికి గురై మరణించడం జరిగింది. ఎప్పటిలాగానే మేత కోసం పొలంలోకి వెళ్ళిన ఎద్దు మోత మేస్తున్న సమయంలో విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ. 1,20,000 విలువ గల ఎద్దు మరణించడంతో రైతు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి రైతులకు నష్టపరిహారం అందించే ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## కురుమ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**ప్రజాపక్షం/గుండాల;** తెలంగాణ రాష్ట్రంలో కురుమ సమాజ ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కురుమ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం చారిత్రాత్మకం అని కురుమ సంఘం మండల నాయకులు కేమిడి రవికుమార్ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కురుమ సమాజం కోరుతున్న ఈ న్యాయమైన అభ్యర్థనను గత ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా కురుమ సమాజానికి ఏకైక ఎంఎల్‌ఏగా ఉన్నటువంటి బీర్ల అయిలయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి అందజేయగా సానుకూలంగా స్పందించి కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడంతో కురుమ సమాజం తరుపున హర్షం వ్యక్తం చేస్తూ ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్యకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహ వేడుకలలో 'నేతి'

**ప్రజాపక్షం/రామన్నపేట :** బాటసింగారం పద్మశ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన తెడ్డు వెంకటేష్ కుమారుడు వినయ్ లిఖితల వివాహ వేడుకల్లో ఆర్.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లోజరిగిన ఇంద్ర పాలనగరం గ్రామానికి చెందిన భువనగిరి దాసు కుమారుడు రజినీకాంత్‌సమితల వివాహ వేడుకలకు శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ మరియు గర్దాస్ విక్రమ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం నందు శుక్రవారం గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు యువజన విభాగం అట్ల రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

